
కాంగ్రెస్ గ్రామ శాఖ ఏకగ్రీవ ఎన్నిక

❖ *నూతన గ్రామ శాఖ అధ్యక్షుడి గా గోగు హరిప్రసాద్ యాదవ్*

దశ, రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంపల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఎన్నిక జరుగగా నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా గోగు హరిప్రసాద్ యాదవ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఇట్టి గ్రామ శాఖ ఎన్నికకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పున్న జగన్మోహన్, మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి గంగుల రాజిరెడ్డి పూస బాలకృష్ణ జింకల ప్రభాకర్ బత్తుల కృష్ణ శంబాల వెంకన్న పిట్టల.వెంకట్ రెడ్డి ఎండిఅక్రమ్ హాజరై మాట్లాడుతూ, ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి తోడ్పడాలని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి ఈ గ్రామం నుండి భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా



అండదండ ఉంటుందని,మళ్లీ రాబోయే ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని పలు సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు, మధ్యపురి ఐలయ్య, మాజీ ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య యాదవ్, నూతన గ్రామ శాఖ గౌరవ అధ్యక్షులు వనం కిష్టయ్య, జిల్లా దత్తాద్రి,ఉపాధ్యక్షులు కునూరు రామచంద్రం, గుర్రం లక్ష్మణ్ బాబు ప్రధాన కార్యదర్శి, గుంతకంట్ల గోవర్ధన్ రెడ్డి , కార్యదర్శులుగా మేడి నరసింహ, ఆవనగంటి ధనుంజయ, కోశాధికారి కనుకు మల్లేశం, సహాయ కార్యదర్శి రాపోలు సత్యనారాయణ, కమిటీ కార్యవర్గ సభ్యులు, గుంజే చంద్రం, మేడి స్వామి, రత్నం నరసింహ, గోగు రమేష్, నేరటి మల్లేశం, జెల్లా యాదగిరి తదితరులు, ఈ కార్యక్రమంలో గంపల జీవన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల్ ఉపాధ్యక్షుడు కందగడ్డ రాహుల్ యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు శిరబోయిన నవీన్ యాదవ్ వార్డ్ నెంబర్ సురేష్ యాదవ్ ఎన్ ఎస్ యు ఐ గ్రామ శాఖ అధ్యక్షులు కనుక.రాము బొడ్డుపల్లి లింగయ్య ఎండి ఇమామ్ సాబ్ తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా నూతన గ్రామ శాఖ అధ్యక్షుడు గోగు హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో గ్రామ శాఖ అధ్యక్షునిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తానని ప్రతి కార్యకర్తకు అండదండగా ఉంటానని తెలుపుతూ తన ఎన్నికకు సహకరించిన సీనియర్ బోగారం గ్రామ శాఖ నాయకులకు మండల కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు ఆచరణీయం : కలెక్టర్ నారాయణరెడ్డి



దశ, రంగారెడ్డి: మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సత్యాగ్రహ మార్గాలు నేటి సమాజానికి కూడా ఆచరణీయమని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసేవలో ఉన్న అధికారులు,సిబ్బంది నిజాయితీ,బాధ్యత,పారదర్శకతతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను సానుభూతితో విని, నిబంధనల మేరకు వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచవచ్చన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువత గాంధీజీ ఆశయాలను భావితరాలకు అందించేందుకు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గజెల్లి మోహన్‌కు డాక్టరేట్

పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పరిశోధనకు సన్‌రైజ్ యూనివర్సిటీ పట్టా.



దశ, బెల్లంపల్లి: బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాంట్రాక్ట్ లెక్చరర్ గజెల్లి మోహన్ పీహెచ్‌డీ డాక్టరేట్ సాధించారు. రాజస్థాన్‌లోని సన్‌రైజ్ యూనివర్సిటీనుంచిపబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో డాక్టరేట్ అందుకున్నారు. ప్రొఫెసర్ యోగేంద్ర కుమార్ పర్యవేక్షణలో 'పరిపాలన నిర్ణయాకరణలో నైతికత పాత్ర' అంశంపై పరిశోధన చేశారు. ఓపెన్ వైవా అనంతరం యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. మోహన్ 2001 నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా కొనసాగుతున్నారు. ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో యూనివర్సిటీ రెండో ర్యాంకుతో పాటు గోల్డ్ మెడల్ సాధించారు. సామాజిక సేవలోనూ చురుకుగా పాల్గొంటూ పలు అవార్డులు అందుకున్నారు. డాక్టరేట్ సాధించిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

సంగుపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

❖ *వెన్నెల రిహాబిలిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు, వ్యసన విముక్తిపై అవగాహన*



దశ, గజ్వేల్: వెన్నెల రిహాబిలిటేషన్ సెంటర్ అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంగుపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలను గుర్తించి తగిన వైద్య సలహాలు, సూచనలు అందించారు. మద్యం, మాదకద్రవ్యాలు, ఇతర వ్యసనాల వల్ల కలిగే అనారోగ్య సమస్యలతో పాటు కుటుంబ, సామాజిక జీవితంపై వాటి ప్రభావం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

వ్యసనాలకు బానిసైన వారికి సరైన సమయంలో చికిత్స, పునరావాసం అందిస్తే సాధారణ జీవితంలోకి తీసుకురావచ్చని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడంతో పాటు, అవసరమైన వారికి వైద్య సహాయం అందించాలనే లక్ష్యంతో ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వెన్నెల రిహాబిలిటేషన్ సెంటర్ ప్రతినిధులు తెలిపారు. శిబిరానికి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. వ్యసన విముక్తి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసం సంస్థ చేస్తున్న సేవలను పలువురు అభినందించారు.



పట్టభద్రుల ఓటరు నమోదును సద్వినియోగం చేసుకోండి: బూర నర్సయ్య గౌడ్

దశ, భువనగిరి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు. భువనగిరిలో జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు లో ఆయన మాట్లాడారు.

పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ, మండల, పట్టణ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేసేలా సమన్వయంతో పనిచేయాలని కోరారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి ఓటరు జాబితాను కొత్తగా రూపొందిస్తున్న నేపథ్యంలో అర్హులు ఫారం18 ద్వారా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి నెల్లి శ్రీ వర్ధన్‌రెడ్డి, దాసరి మల్లేశం, పడమటి జగన్మోహన్‌రెడ్డి, పాశం భాస్కర్, చందా మహేందర్, కాదురి అచ్చయ్య, పోతంశెట్టి రవీందర్, బుల్లెట్ మాధురి, రత్నపురం బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రబొడ అంగన్వాడీ కేంద్రంలో అగ్నిప్రమాదం



దశ, రంగారెడ్డి : ఎర్రబొడ అంగన్వాడీ కేంద్రంలో ఈరోజు అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అగ్నిప్రమాదం జరిగిన విషయాన్ని అంగన్వాడీ ఉపాధ్యాయురాలు అధికారుల దృష్టికి తీసుకురావడంతో, వెంటనే జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారికి సమాచారం అందించారు. జిల్లా కలెక్టర్, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి ఆదేశాల మేరకు సీడీపీఓ కవిత, సూపర్‌వైజర్ శారద ఎల్లబొడ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం స్థానికులతో మాట్లాడి అగ్ని ప్రమాదానికి సంబంధించిన వివరాలను సేకరించారు.

అగ్నిప్రమాదంలో అంగన్వాడీ కేంద్రంలోని బరువు తూచే పరికరాలు, ఆట వస్తువులు, పాత రిజిస్టర్లు, 90 గుడ్లు, 50 కిలోల బియ్యం దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. జరిగిన నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలతో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారికి నివేదిక సమర్పించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అగ్నిప్రమాద ఘటనపై అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అగ్నిప్రమాదానికి గల కారణాలపైపోలీసులువిచారణ కొనసాగిస్తున్నారు.

హఫీజ్‌పేట్‌లో వీధి కుక్కల స్వైర విహారం

❖ *ప్రజలకు వైద్య ఆరోగ్య శాఖ అవగాహన.. కుక్క కరిస్తే వెంటనే టీకా తీసుకోవాలి*



దశ, రంగారెడ్డి: హఫీజ్‌పేట్ ప్రాంతంలో వీధి కుక్కల బెడద పెరిగింది. గత కొద్ది రోజులుగా చిన్నారులు, పెద్దలను కుక్కలు కరుస్తున్న ఘటనలు చోటుచేసుకోవడంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. స్వర్ణకుమారి ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ బృందం హఫీజ్‌పేట్‌లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించింది. కుక్క కరిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ఉచితంగా తీసుకోవాలని సూచించారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో వెంటనే యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) కార్యక్రమం చేపట్టి వీధి కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు వేయాలని వైద్య ఆరోగ్య శాఖ కోరింది. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా. రాకేష్, హెల్త్ సూపర్‌వైజర్లు, లోకల్ మెడికల్ ఆఫీసర్, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నాగోల్ సర్కిల్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు



దశ, పెద్ద అంబర్ పేట : మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా నాగోల్ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగోల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎస్. సంపత్‌కుమార్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొని మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుకు బీఆర్ఎస్ డ్రైవ్

దశ, అశ్వారావుపేట: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు ఆరేపల్లి సౌజన్యగోవింద్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా పెరయిగూడెంలోని తగరం జగన్నాథం నివాసంలో అవగాహన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ డా. ఉదయజ్యోతి, బీఆర్ఎస్ నాయకురాలు కాసాని నాగశేష పద్మ మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు యువత, విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్నాయని అన్నారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు



చేసుకుని బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. బీఆర్ఎస్ నాయకుడు కాసాని చంద్రమోహన్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియ నవంబర్ 6 వరకు కొనసాగుతుందని తెలిపారు. గత ఎన్నికల్లో అశ్వారావుపేట ప్రాంతం నుంచి 756 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లను నమోదు చేయించామని, ఈసారి 1,000 మందికి పైగా పట్టభద్రుల నమోదును లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. డా. భూక్య ప్రసాద్‌రావు సమక్షంలో ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి విజయానికి సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల సౌకర్యార్థం అశ్వారావుపేట, వినాయకపురం, నారాయణపురం, తిరుమలకుంట ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నమోదు కోసం స్వయంగా హాజరు కావాల్సిన అవసరం లేదని, డిగ్రీ సర్టిఫికెట్, ఆధార్, ఓటర్ ఐడీ (EPIC) నంబర్, ఫొటో, మొబైల్ నంబర్ వివరాలు అందజేస్తే నమోదు ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు. 2023 నవంబర్ 1 నాటికి లేదా అంతకంటే ముందే డిగ్రీ లేదా పీజీ పూర్తి చేసిన పట్టభద్రులు ఓటరు నమోదుకు అర్హులని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తిగా ఉచితమని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 97042 94482 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.యు బీఆర్ఎస్‌మాజీటౌన్‌అధ్యక్షుడుసత్యవరపుసంపూర్ణ మాట్లాడుతూ.. అర్హులైన పట్టభద్రులను గుర్తించి నమోదు ప్రక్రియలో సహకరించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో గుడవర్తి వెంకటేశ్వరరావు, జుజ్జురపు శ్రీరామమూర్తి, చిన్నబ్బాయి, శెట్టిపల్లి రఘురాం, శివ, గంగ, రాము, వెంకన్న, శేఖర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ మెరిస్ పాఠశాల ఆధ్వర్యంలో మిషన్ క్లీన్ 2026



దశ, బెల్లంపల్లి : బెల్లంపల్లి పట్టణంలోని సెయింట్ మెరిస్ పాఠశాల ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా "మిషన్ క్లీన్ 2026" కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు రెండు వందల మంది పాఠశాల విద్యార్థులతో అధ్యాపకులు కలిసి పట్టణంలోని రద్దీ ప్రాంతాలలో రోడ్లను ఊడ్చి చెత్తా చెదారాలను ఎత్తివేసి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపకుడు ముద్దు శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం పట్ల పాఠశాల మేనేజ్మెంట్ కు అభినందనలు తెలిపారు.

ఏబీఆర్ఎస్ఎం జాతీయ కార్యవర్గ సమావేశం

❖ హైదరాబాద్‌లో దేశవ్యాప్తంగా ప్రతినిధుల హాజరు.. మూడేళ్ల కార్యక్రమాలపై సమీక్ష



దశ ఓయూ: అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహా సంఘ్ (ఏబీఆర్ఎస్ఎం) జాతీయ కార్యవర్గ సమావేశం శుక్రవారం నాగోల్ బండ్లగూడలోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) ప్రాంగణంలో నిర్వహించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.ఏబీఆర్ఎస్ఎం జాతీయ అధ్యక్షుడు నారాయణ్ లాల్ గుప్తా, ఆర్ఎస్ఎస్ ప్రచారక్ సునీల్ భాయ్ మెహతా, జాతీయ కార్యదర్శి ఆచార్య గీతా భట్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మహేంద్ర కపూర్ తదితర జాతీయ పదాధికారులు పాల్గొన్నారు. తెలంగాణ నుంచి కిషన్, ఏలూరి యాదయ్య, డా. కె. భాస్కర్, జగన్, దయానంద్ ఆర్య తదితరులు హాజరయ్యారు. సమావేశంలో గత మూడేళ్లుగా సంఘం నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్ష చేపట్టారు. జాతీయ, అంతర్జాతీయ సెమినార్లు, వర్క్‌షాప్‌లతో పాటు జాతీయ విద్యా విధానం-2020పై పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, జైపూర్, ఐఐటీ చండీగఢ్, ఎన్ఐటీ నాగాలాండ్ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలను ప్రతినిధులు వివరించారు. వివిధ రాష్ట్రాల ప్రతినిధులు తమ రాష్ట్రాల్లో చేపడుతున్న కార్యక్రమాలు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలు, సంఘాన్ని బలోపేతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలపై నివేదికలు సమర్పించారు. దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని సమావేశంలో వక్తలు తెలిపారు.

మాణిక్యేశ్వర్‌నగర్ లో ఘనంగా మహాత్మాగాంధీ జయంతి



దశ, ఓయూ: మహాత్మాగాంధీ 155వ జయంతిని పురస్కరించుకుని మాణిక్యేశ్వర్‌నగర్ సెవెన్ టెంపుల్ సమీపంలో గాంధీజీ చిత్రపటానికి సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడం సంతోష్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్, గండికోట కుమార్, ఆలకుంట గణేష్, లింగయ్య, కె.నరసింహ, జి.వెంకటేష్, రషీద్ అబ్దుల్, అశోక్, రాజేశ్వర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

❖పరిశుభ్రత మనందరి బాధ్యత

నాచారం: హెచ్ఎంటీ నగర్ డివిజన్‌లోని రాఘవేంద్రనగర్, అన్నపూర్ణ కాలనీ, రవీంద్రనగర్ కాలనీల్లో శుక్రవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొని శ్రమదానం చేశారు. కాలనీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా గోపాల్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణకు పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చంద్రమౌళి, జిల్లా కార్మిక విభాగం సెల్ కన్వీనర్ యోగేశ్వర్‌రెడ్డి, గడ్డం రాజిరెడ్డి, గంధమల్ల గోపి, వేణుగోపాల్‌రెడ్డి, మోర నరసింహారెడ్డి, యాదిరెడ్డి, నరసింహమూర్తి, సోమయ్య, మంజులవాణి, కళావతి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

పెద్దేముల్ గురుకులలో ఘనంగా గాంధీ జయంతి



తాండూర్, దశ ప్రతినిధి: వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని పెద్దేముల్ సాంఘికసంక్షేమ గురుకుల పాఠశాలలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. లైబ్రరీన్ కృష్ణవేణి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అశోక్ గాంధీజీకి పూలదండ వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అశోక్ మాట్లాడుతూ... గాంధీజీ ఆశలు, ఆశయాలను ఆయన అడుగుజాడలో మనం నడవాలి. గాంధీజీ ప్రపంచానికి ఆదర్శవాది. శాంతి, అహింస అనే మార్గాల ద్వారా స్వాతంత్రం తీసుకువచ్చిన మహానుభావులు ఈ గాంధీజీ. 20 సంవత్సరాలు గాంధీజీ స్వాతంత్రం పోరాటం చేశారు. చంపారన్ ఉద్యమంలో గాంధీజీ మొదటగా పాల్గొన్న, సహాయ నిరాకరణ ఉద్యమంతో గాంధీజీ ఉద్యమాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరికి గాంధీజీ మార్గదర్శకుడు అని ప్రిన్సిపల్ అశోక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లైబ్రరీన్ కృష్ణవేణి మాట్లాడుతూ.. భారతదేశానికి శాంతియుతంగా స్వాతంత్రం తీసుకొచ్చిన వ్యక్తి మీ గాంధీజీ. ప్రపంచంలో ఎవరికి సాధ్యం కానీ రైతుల స్వాతంత్రాన్ని తీసుకువచ్చారు. ప్రతి ఒక్కరూ గాంధీజీని గుర్తించుకోవాలి.ఆయన మన జాతిపిత. ఒక కుటుంబంలో తండ్రి పాత్ర ఎంత ముఖ్యమో, ఈ దేశానికి కూడా గాంధీజీ అంతే ముఖ్యం. తన జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు గాంధీజీ. అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అశోక్, లైబ్రేరియన్ కృష్ణవేణి, హెల్త్ సూపర్వైజర్ పూర్ణిమ, పిఈటి మహిజాబిన్, ఉపాధ్యాయుడు మహేష్, వాచ్‌మెన్ ఆనంద్, శ్రీను, వర్కర్ అనిల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తప్పులను వదిలి భవిష్యత్తుపై దృష్టి పెట్టాలి

జన్నాపూర్ జైలులో ఖైదీలకు కలెక్టర్ కె.హరిత సూచన



దశ, ఆసిఫాబాద్: గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.హరిత శుక్రవారం జన్నాపూర్ జైలును సందర్శించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అనూష, జైలర్ ప్రవీణ్‌తో కలిసి ఖైదీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గతంలో జరిగిన తప్పులను తలుచుకుంటూ కుంగిపోకుండా భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని సూచించారు. జైలులో లభిస్తున్న ఉపాధి శిక్షణ, విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని సత్ప్రవర్తనతో సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని ప్రారంభించాలని అన్నారు.ఓపెన్ స్కూలింగ్, దూరవిద్య ద్వారా ఉన్నత విద్యను కొనసాగించే అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఖైదీలకు గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

మూక మామిడి లో వీబీ జీ రామ్ జీ గ్రామసభ



దశ, ములకలపల్లి : మూకమామిడిలో ప్రత్యేక గ్రామసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలోని మూకమామిడి గ్రామపంచాయతీలో గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న వికసిత్ భారత్ గ్రామీణ రోజ్‌గార్ అజీవిక మిషన్‌లో భాగంగా వి.బి.జి. రామ్‌జీ ప్లానింగ్ కోసం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం గ్రామసభను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోర్స ఆదిలక్ష్మి మాట్లాడుతూ.. 'మన ఊరు-మన భవిష్యత్-మన అందరి బాధ్యత' అనే నినాదంతో గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి బలమైన పునాది వేయడమే లక్ష్యమన్నారు. గ్రామంలో అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులు, ప్రజల సమస్యలను సభ ద్వారా సేకరించి వచ్చే ఏడాది ప్రణాళికలో చేర్చుతామని చెప్పారు. గ్రామ సమగ్ర అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి అరుణ్‌బాబు మాట్లాడుతూ ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రైతులు తమ పేర్లను నమోదు చేసుకోకపోతే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నిలిచిపోయే అవకాశం ఉందన్నారు. వాతావరణ మార్పుల కారణంగా పంట దిగుబడులు ప్రభావితమయ్యే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ పంటలు, పంట మార్పిడిని రైతులు చేపట్టాలని సూచించారు.



ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

దశ, రామన్నపేట: రామన్నపేట మండలం బోగారం గ్రామపంచాయతీ ఆవరణంలో నేడు మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోగారం గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు,ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి ఆయన చేతుల మీదుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గాంధీజీ చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత మార్గాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఈ సందర్భంగా సూచించారు,ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శి, సంఘ బంధం అధ్యక్షురాలు, వీవో, గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి



❖ ఆర్టీసీ క్రాస్ రోడ్డు బస్సు భవనం ముందు ధర్నాను జయప్రదం చేయండి

❖ ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

దశ, రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నిదానపెల్లి గ్రామంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు,ఈ సందర్భంగా ఎన్‌పీఆర్‌డీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ ఆ హామీని అమలు చేయకపోవడం బాధాకరం అని అన్నారు,వికలాంగులకు వెంటనే ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ సాధన కోసం ఈ నెల 8న హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డు బస్సు భవనం ముందు నిర్వహించే ధర్నాను జిల్లావ్యాప్తంగా వికలాంగులు, వారి కుటుంబ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వనం ఉపేందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిదాన పెల్లి గ్రామ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య ప్రధాన కార్యదర్శి భాష బోయిన యాదయ్య ఉపాధ్యక్షులు భాష బోయిన ప్రభుదాస్ చల్ల నాగార్జున వంగాల రాజు వీరమల్ల శ్రీను వర్కాల స్వామి నారపాక శ్యామసుందర్ ఆగుల లచ్చమ్మ వి జానమ్మ ఏ లక్ష్మయ్య వి పద్మ తదితరులు పాల్గొన్నారు.


చౌటుప్పల్‌లో ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు

దశ, చౌటుప్పల్: గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అధ్యక్షతన గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ గాంధీజీ అహింస, శాంతి మార్గాలు, శాస్త్రిజీ నిజాయితీ, 'జై జవాన్-జై కిసాన్' నినాదం దేశానికి ఆదర్శమన్నారు. వారి ఆశయాలను జీవితంలో ఆచరించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోసిక వినయ్, కౌన్సిలర్లు కొసనం రాజేష్ రెడ్డి, పోలేపల్లి లక్ష్మి ముత్తయ్య, పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, బద్రి గాలయ్య, దేప రమ్య రాజు, పాక చిరంజీవి, ఉడుగు జ్యోతి రమేష్, బత్తుల జయమ్మదాసు, చింతల ఉమామహేశ్వరి సాయిలు, బుడ్డా సురేష్, పిల్లలమర్రి మధుసూధన్, హన్ను మహమ్మద్, కోఆప్షన్ సభ్యులు పస్తం గంగారాములు, మహమ్మద్ బాబా షరీఫ్, షేక్ నబీబి జానీ బాబా, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, కంప్యూటర్ ఆపరేటర్లు శ్రీకాంత్, భరత్, బిల్ కలెక్టర్లు బుచ్చి రాములు, ఉపేందర్, రవి, శ్యామ్, సిబ్బంది సునీత, భాస్కర్, అరవింద్, జవాన్లు అంజయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణలో కేంద్ర పథకాల అమలుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

❖జిల్లా కలెక్టర్లకు కలినమైన మార్గదర్శకాలు జారీ చేయాలి: గవర్నర్‌కు బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య వినతి



దశ ఓయూ: తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థంగా అమలయ్యేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య గవర్నర్ శివప్రతాప్ శుక్లాకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో లోపాలను సరిదిద్దడంతోపాటు, జిల్లా స్థాయిలో పటిష్ఠమైన పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. మల్క కొమరయ్యతో పాటు గవర్నర్‌ని కలిసిన వారిలో ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు లింగం శ్రీధర్ జీ, శ్రీనివాస్, మల్లిఖార్జున్‌లు ఉన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఏకరీతి మార్గదర్శకాలు జారీ చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జల్ జీవన్ మిషన్, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, పీఎం ఫసల్ బీమా యోజన, పీఎం కుసుమ్, ఈనామ్, పీఎం ముద్ర, పీఎం స్వనిధి, జన్ ధన్ యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం ఉజ్వల యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, మిషన్ ఇంద్రధనుష్, ఈసంజీవని, ఈశ్రమ్, పీఎం శ్రమ్ యోగి మాన్‌ధన్ సహా మొత్తం 22 కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో వాటి ప్రయోజనాలు అర్హులైన లబ్ధిదారులందరికీ చేరడం లేదని, అమలులో అసమానతలు, లోపాలు ఉన్నాయని మల్క కొమరయ్య ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి, అర్హులైన లబ్ధిదారులను వందశాతం గుర్తించి పథకాల పరిధిలోకి తీసుకురావాలని కోరారు. గ్రామ, వార్డు స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రభుత్వ శాఖలు, బ్యాంకులు, సేవా సంస్థల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి నెలా పథకాల అమలుపై సమీక్ష నిర్వహించడంతోపాటు, అమలులో జాప్యం, నిర్లక్ష్యం చోటుచేసుకుంటే బాధ్యులపై జవాబుదారీతనం నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు.

పంచ్ పరివర్తన్ పుస్తకంపై చర్చ

మల్క కొమరయ్యతో పాటు గవర్నర్‌ని కలిసిన ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు లింగం శ్రీధర్ జీ, శ్రీనివాస్, మల్లిఖార్జున్‌లు పంచ్ పరివర్తన్ పుస్తకంపై కూడా చర్చించారు. పుస్తకంతో ప్రజలకు, సంఘ్ కార్యకర్తలకు అందుతున్న సమాచారాన్ని చర్చించారు.